విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మానసిక శారీరక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయి: ఉపకులపతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విక్రమ సింహపురి యూనివర్సిటీ పురుషుల అంతర కళాశాలల ఆటల పోటీలు విక్రమ సింహపురి యూనివర్సిటీ కాకుటూరు నందుఅంతర కళాశాల ఆటల పోటీలలో సాఫ్ట్బాల్ బాస్కెట్బాల్ క్రీడలనుయూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్.జి.ఎం సుందరవల్లి రిజిస్టర్ ప్రొఫెసర్ .రామచంద్రారెడ్డి స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ సునీత క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ చదువు పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. అలాగే క్రీడల వలన విద్యార్థులు మానసికంగాను, శారీరకంగాను ఎంతో దృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ ప్రవీణ్ కుమార్ టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ ఎ. నారాయణ వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్ ,క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్లో బాస్కెట్బాల్ విభాగంలో ప్రథమ స్థానం జవహర్ భారతి డిగ్రీ కళాశాల కావలి, ద్వితీయ స్థానం విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాల కావలి విజయం సాధించారు. సాఫ్ట్బాల్ విభాగంలో ప్రథమ స్థానంలో డాక్టర్ ఎస్ ఆర్జె డిగ్రీ కళాశాల ఆత్మకూరు, ద్వితీయ స్థానం రావుస్ డిగ్రీ కళాశాల నెల్లూరు విజయం సాధించారు.

కరకట్ట పనులు ఎప్పుడు పూర్తవుతాయి: జనసేన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చేతకాని వైసీపీ ప్రభుత్వానికి మాటలు ఎక్కువ దాదాపుగా పూర్తయిన పోతిరెడ్డి పాలెం కరకట్టకి 12 కోట్లు కాంట్రాక్టు పెండింగ్ ఉండటంలో పనులు ముందుకు సాగడం లేదు. అని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ విమర్శించారు పెన్నా నదీ గర్భ ప్రాంతాలన్నీ ఇసుక మట్టి తవ్వకాలకు గురై నది కోతకు గురవుతుంది.పెన్నా నది గర్భ ప్రాంతాలలో అక్రమ ఇసుక, మట్టి తవ్వకాలు ఎక్కువై పరివాహక ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. నెల్లూరు బ్యారేజ్ పూర్తయినప్పటికీ చుట్టుపక్కల రివాల్ట్ వాలు ఇంకా నత్తనడకన సాగుతున్నందున నవంబర్ నెలలో ప్రతి ఏటా వచ్చే వరదల వల్ల నెల్లూరు నగరంలోని సంతపేట,రంగనాయకులపేట వాస్తవ్యులకు ఇంకా వరద ముంపు గురయ్యే ప్రమాదం.ముంపు ప్రాంతాల వాసులందరినీ గుర్తించి పునరావసం ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇస్తామని గొప్పలు చెప్పుకుంటుందే కానీ ఇచ్చిన పాపాన పోలేదు. ఇరిగేషన్ శాఖ నిర్వహించవలసిన సమావేశాలు వైసిపిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల నుంచి జరగలేదు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే సహజ వనరులను కాపాడుకుంటాం. జిల్లా వాసుల వరప్రదాయని పెన్నానది తీర ప్రాంతాలను కాపాడుకుంటాం అని జనసేన పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ అన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్స్ తో నవంబర్ 8వ తేదీన వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నేతృత్వంలో జరుగు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని పీడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రాజశేఖర్, ఏఐవైఎఫ్ నెల్లూరు జిల్లా కన్వీనర్ మున్నా, ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు సి హెచ్. చందు, ఎస్.అజయ్, లు కోరారు. శుక్రవారం నాడు కందుకూరులోని సిపిఐ కార్యాలయంలో బందుకు సంబంధించిన వాళ్ళ పోస్టర్ను ఆవిష్కరణ చేసి మాట్లాడారు. నవంబర్ 8న జరుగు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు బందుకు సహకరించి బందును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బొజ్జ చంద్రమోహన్, నాయకులు నీలి శెట్టి కృష్ణబాబు, పి డి ఎస్ యు నాయకులు కే లక్ష్మణ్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ - భవిషత్‌కి గ్యారెంటీ: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: వెంకటాచలం మండలం కాకుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్ కి గ్యారెంటీ బాబు షూరిటీ కరపత్రాలనుస్థానికులతో కలసి ప్రచారం చేశారు. ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, నియోజకవర్గ నాయకులు, కాకుటూరు గ్రామనాయకులు,క్లస్టర్,యూనిట్, బూత్ ఇంచార్జీలు కార్యకర్తలు అభిమానులు,యువత పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలి

విశాలాంధ్ర-వరికుంటపాడు: ఈనెల 8వ తేదీన వరికుంటపాడు మండల సర్వసభ్య సమావేశం జరుగునని మండల అభివృద్ధి అధికారి చేవూరి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆమె తెలిపారు.సమావేశం నకు హాజరయ్యే అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆమె సూచించారు.

నవంబర్ 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

- వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం నవంబర్ 8న రాష్ట్రవ్యాప్తంగా జరుగు విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ సంతపేటలోని రామకోటయ్య భవన్ లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్,ఎస్ఎఫ్ ఐ, పిడిఎస్‌యు, డివైఎఫ్ఐ, ఏఐడీఎస్ఓ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కె మస్తాన్ ,ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ఎస్ కే మున్న, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి శ్రీను , పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు సునీల్, ఏఐడిఎస్ఓ నగర కార్యదర్శి త్రినాథ్ మాట్లాడుతూ అనేక మంది విద్యార్థి యువజన నాయకులు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్8నాటికి వెయ్యి రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ కి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ కు జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్స్ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి బంద్ కు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ కిషోర్ నగర ఉపాధ్యక్షుడు ఆకాష్, ఏవైఎఫ్ నగర అధ్యక్షుడు గౌస్ బాషా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్,ఎస్ ఎఫ్ ఐ, పిడిఎస్‌యు, డివైఎఫ్ఐ, ఏఐడీఎస్ఓ విద్యార్థి యువజన సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాన్సర్‌ను ముందే గుర్తిస్తే చికిత్స సులబమవుతుంది

నెల్లూరు రెడ్ క్రాస్ ఆసుపత్రి ప్రధాన వైద్యధికారిణి డాక్టర్ లక్ష్మి

విశాలాంధ్ర - కావలి : కాన్సర్ ను ముందే గుర్తిస్తే చికిత్స సులభమౌతుందని, ప్రాణాపాయం తప్పుతుందని నెల్లూరు రెడ్ క్రాస్ ఆసుపత్రి ప్రధాన వైద్యధికారిణి డాక్టర్ లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక శ్రీసాయి డిగ్రీ కళాశాలలో కావలి రెడ్ క్రాస్ సహకారంతో కాన్సర్ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి శ్రవణ దృశ్య మాధ్యమం ద్వారా కాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలలో ప్రజల జీవనశైలిలో, ఆహారపు అలవాట్లలో జరిగిన పెను మార్పుల కారణంగా కాన్సర్ వ్యాధి బాధితులు పెరిగారని అన్నారు. దూమపానం, పొగాకు వినియోగం వలన వచ్చే కాన్సర్ దుష్ఫలితాల వీడియోలను ఆమె ప్రదర్శించారు. స్వీయ పరీక్షల ద్వారా కాన్సర్ వ్యాధిని గుర్తించడం వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్, ప్రిన్సిపాల్ షేక్ బీబావలి, అధ్యాపకులు డాక్టర్ యం సాంబశివయ్య, కాన్సర్ ఆసుపత్రి కౌన్సిలర్ గంగ కన్యాకుమారి, స్టాఫ్ నర్స్ పులిమి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

మీరు అవినీతికి పాల్పడుతూ మాపై కేసులు బనాయిస్తారా ?: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: వైసీపీ ప్రభుత్వ చేస్తున్న మద్యం, ఇసుక కుంభకోణాల గురించి ప్రస్తావించగానే అక్రమ కేసులు నమోదు చేశారని, చంద్రబాబు నాయుడిపై కేసులు బనాయించడం జగన్ రెడ్డి దుర్మార్గాలకు పరాకాష్ట అని సోమిరెడ్డి అన్నారు. నెల్లూరులో మీడియాతో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏపీలో దురదృష్టకరమైన పరిణామాలు నెలకొన్నాయన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయాంలో వెయ్యి కోట్ల ఇసుక కుంభకోణమంట, నారా చంద్రబాబు నాయుడుపై కేసు బనాయించారన్నారు. పురందేశ్వరి ఇటీవలే మద్యంలో ఏడాదికి రూ. 25 వేల కోట్ల కుంభకోణం జరుగుతోందని వివరాలు వెల్లడించగానే చంద్రబాబు నాయుడిపై లిక్కర్ కేసు పెట్టారు. మొన్న మళ్లీ ఇసుకలో నెలకు రూ. 125 కోట్లు జగన్ రెడ్డి దోచుకుంటున్నారని ఆమె చెప్పగానే చంద్రబాబుపై మరో కేసు కడతారనుకున్నాం అనుకున్నట్టే ఇప్పుడు ఆ పని కూడా కానిచ్చేశారు. ఏపీలో జరిగే కుంభకోణాలను ఈడీ, సీబీఐ దృష్టిలో పెడతామని పురందేశ్వరి చెప్పగానే ఇక్కడ సీఐడీని రంగంలోకి దించేస్తున్నారు సీఐడీ మాత్రం వెంటనే రంగ ప్రవేశం చేసి తప్పుడు కేసులు బనాయించేస్తోంది నిత్యం కంటైనర్లలో అక్రమ ఆదాయాన్ని తరలిస్తుంటే సీబీఐ, ఈడీ ఏం చేస్తున్నాయోమా ప్రభుత్వ హయాంలో ఎంఎన్‌సీ కంపెనీలు ఉత్పత్తి చేసిన మద్యాన్ని పారదర్శక రేట్లకు అమ్మారు. మద్యం అలవాటు ఉన్నవారు కోరుకున్న బ్రాండ్ అందుబాటులో ఉండేది. ఇప్పుడు జగన్ రెడ్డి చెప్పిన మందుని, ఆయన చెప్పిన ధరకు కొనుక్కుని తాగి చచ్చే పరిస్థితులు వచ్చాయి. వైసీపీ ప్రభుత్వంలో డిస్టలరీలన్నీ జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ చేతిలో ఉన్నాయి. వారు చెప్పిందే ధర.వారు ఇచ్చిందే మందు. ఇదీ అసలైన కుంభకోణం నాసిరకమైన మద్యం తాగి వేలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. పలువురు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు.తమ ప్రభుత్వ హయాంలో ఇసుకను ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఏట్లో దొరికే ఇసుకను కూడా కుంభకోణంగా మార్చేశారు. చెరువులు, కాలువలు, వాగులు దేనినీ వదిలిపెట్టకుండా తవ్వేసుకుని కోట్లు గడిస్తున్నారు. మీరు కుంభకోణాలకు పాల్పడుతూ మా నాయకుడిపై అక్రమ కేసులు బనాయించడం వైసీపీ దుర్మార్గాలకు పరాకాష్ట. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి రాష్ట్ర అధ్యక్షురాలుగా ఉన్న పురందేశ్వరి వినతి మేరకు సీబీఐ, ఈడీ రంగ ప్రవేశం చేయడం తప్పదని భావించి సీఐడీతో చంద్రబాబు నాయుడిని బుక్ చేసేస్తున్నారు. జగన్ రెడ్డిపై ఇప్పటికే అనేక కేసులున్నాయి. రూ. 43 వేల కోట్ల అక్రమాలను సీబీఐ గుర్తించింది. మళ్లీ సీబీఐ రంగంలో దిగే లోపే టీడీపీని బద్నాం చేయడంలో భాగంగానే ఈ అక్రమ కేసులు చంద్రబాబు నాయుడు బయట ఉంటే ఎన్నికలను ఎదుర్కొనే దమ్ము జగన్ రెడ్డికి లేకుండా పోయింది. రాష్ట్రంలో జరుగుతున్న నీచమైన రాజకీయాలతో పాటు తెలుగు ప్రజలతో పాటు దేశమంతా చూస్తున్నారు . ఎన్నికల వరకు టీడీపీ ముఖ్య నాయకులందరిని కేసుల్లో ఇరికిస్తామని వైసీపీ మంత్రులు చెప్పినట్టే కేసులు బనాయించుకుంటూ పోతున్నారు.

విడవలూరులో చిన్నపాటి వర్షానికే జలమయమైన రోడ్లు

విశాలాంధ్ర-విడవలూరు: విడవలూరు మండలంలోని పార్లపల్లె అన్నారెడ్డి పాలెం ఊటుకూరు ముదువర్తి చౌకిచర్ల వావిళ్ళ దండిగుంట గ్రామాలలో చిన్నపాటి వర్షానికె. రోడ్లు జలమయం అయ్యాయి. గురు శుక్రవారం లలో ఒక మోస్తరు వర్షం కురిసింది పై గ్రామాలలో మురుగు కాలువలు లేక ప్రధాన రహదారులపై వర్షపు నీరు రోడ్లపై చేరింది. ఈ కారణంగా వాహనదారులు పాదాచారులు తీవ్ర అవస్తలు పడ్డారు. భారీ వర్షం కురిస్తే పరిస్థితి ఏమిటి అని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రైతులకు అందుబాటులో ఎన్‌డిసిసి బ్యాంకు సేవలు:మేకపాటి

ఏఎస్ పేటలో ఎన్ డీసీసీ బ్యాంకు ప్రారంభం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట : మెట్ట ప్రాంత మైన ఏఎస్ పేట మండల రైతులకు నెల్లూరుజిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి ఆర్థికాభివృద్ధికి వ్యవసాయాభివృద్ధి తోడ్పాటు నందించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏఎస్ పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సొసైటి బ్యాంకును, ఎన్‌డిసిసి బి సిఈ ఓ , బ్యాంకు మేనేజర్ వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు, బ్యాంకు ఉన్నతాధికారులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. బ్యాంక్ అధికారులు ప్రజాప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి బ్యాంకు భవనాన్ని పూర్తిగా పరిశీలించారు. ఎమ్మెల్యే మేకపాటికి బ్యాంకు అధికారులు తమ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు యాత్ర స్థలమైన ఏఎస్ పేటలో ఏర్పాటు చేయడం శుభపరిణామనని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతులకు ఇలాంటి బ్యాంకుల ద్వారా అన్ని రకాల సేవలు అందిస్తున్నారని అన్నారు. రైతులకు త్వరితగతిన రుణాలు అందించేలా బ్యాంకు అధికారులు కృషి చేస్తున్నారని అన్నారు.ఇలాంటి బ్యాంకులను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బ్యాంకును సీఈఓను కోరుతున్నామని, పర్యాటక ప్రాంతమైన ఏఎస్ పేట దర్గా పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, తప్పకుండా ఏఎస్ పేట రైతులకు నీటిని అందిస్తామని అన్నారు. పొదుపు గ్రూపులకు ఈ బ్యాకు ద్వారా 7, 8, 9 శాతానికే రుణాలు అందచేస్తామని బ్యాంకు అధికారులు తెలిపడంతో గృహ నిర్మాణదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన ఏటీయం ద్వారా 24 గంటలు నగదు తీసుకునే అవకాశం ఉండడంతో యాత్రా స్థలమైన ఏఎస్ పేటకు వచ్చే యాత్రికులకు కూడా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకులో నగదు డిపాజిట్ చేసిన, బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసిన, బంగారం తాకట్టు పెట్టి రుణాలు పొందిన వారికి ఎమ్మెల్యే మేకపాటి ధృవీకరణ పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులతో పాటు జడ్పిటిసి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి ,మండల జెసిఎస్ కన్వీనర్ రమేష్ రెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు సంధాని భాష, మాజీ కోఆప్షన్ సభ్యులు రియాజ్ అహ్మద్ ,నాయకులు, కోటిరెడ్డి, సురా శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రంగారెడ్డి, ముజీర్ ,షేక్ ష బ్బీర్ భాష, జిలాని భాష, హజరత్ అయ్యా, కొండారెడ్డి, కాలేశా, ఖాదర్ బాషా, పొదుపు మహిళలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

జి ప్లస్ త్రీ గృహాలకి గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు లో ఎన్నో రోజుల నుండి నిరుపేదలు ఎదురుచూస్తున్న జి ప్లస్ త్రీ గృహాలకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి గృహప్రవేశాలు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాని సొంత ఇంటి కల నెరవేర్చే క్రమంలో అన్ని వసతులతో కూడిన గృహాలను అందించే ప్రయత్నంలోనే కొంతమేర సమయం పట్టిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం తూతూ మంత్రంగా ఇళ్లను నిర్మించి లబ్ధిదారులు అందించి చేతులు దులుపుకునే క్రమంలో ఉన్నారని జగన్మోహన్ రెడ్డి సంబంధిత టిట్కో అధికారులతో చర్చించి అన్ని వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించాలని ఆయన అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా జగన్మోహన్ రెడ్డి టిట్కో గృహాలను అందంగా రూపొందించి భవిష్యత్తులో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా అనేక జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన తెలిపారు. నేడు కందుకూరు పట్టణంలో ఉప్పు చెరువు ప్రాంతంలో మూడు అంతస్తుల బిల్డింగ్ తో జి ప్లస్ త్రీ గృహాలతో పాటు పక్కనే జగనన్న గృహాలు, ఎం ఐ జి లేఅవుట్ ఉన్నాయని అవి కూడా పూర్తిస్థాయిలో రూపొందించుకుంటే ఒక నగరాన్ని పోలి ఉంటుందని ఆయన తెలిపారు. జి ప్లస్ త్రీ గృహాల సముదాయంలో సుందరమైన పార్కు వంటివి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యుత్ మీటర్లకు ఇప్పటికే లబ్ధిదారులు డిపాజిట్లు చేయడం జరిగిందని ఇంకనూ చేయని డిపాజిట్లను నా సొంత ఖర్చుతో అధికారులతో మాట్లాడి విద్యుత్ మీటర్లకే డిపాజిట్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గృహాలకు సంబంధించిన లబ్ధిదారులకు తాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిట్కో సంబంధిత అధికారులు మున్సిపల్ అధికారులు వైసీపీ ముఖ్య నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా తెలుగుదేశంపార్టీ: మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ జెండాను భారీ మెజార్టీతో ఎగురవేయాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరులోని గోమతినగర్ నారాయణ క్యాంపు కార్యాల యంలో టీడీపీ శ్రేణులతో వారు క్రియాశీలక సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికలకు సంబంధించి ఎలా అడుగులు వేయాలనే విషయమై వ్యూహరచన చేసి దిశానిర్దేశం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నద న్నారు. టీడీపీ పథకాలను మరింత ప్రజలకు తెలియజేస్తూ ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా డివిజన్ల నేతలు పక్కాప్రణాళికలతో ముందుకు కదలాలని సూచించారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్లలోని ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి నూతన ఓటర్లను చేర్పేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వైసీపీ వైఫల్యా లను ప్రజలకు వివరించి రానున్న టీడీపీ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ఫలాలను తెలియజేయాలని చెప్పారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. టీడీపీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఎప్పుడు ఏ అవసరమైనా నాయకులు, కార్యకర్తలు తమను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపక అనురాధ,టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టులకు మూడు సెంట్లు స్థలం

క్యాబినెట్ ఆమోదంపై ఏపీఎంఎఫ్ హర్షం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: జర్నలిస్టులకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని క్యాబినెట్ తీర్మానించింది. దీనిపై ఏపీ ఎం ఎఫ్ నెల్లూరు జిల్లా కన్వీనర్ ఐ మల్లికార్జున, కో కన్వీనర్లు శ్రీహరి, మహమ్మద్ రఫీ, సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వరకు ప్రకటన విడుదల చేశారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు 18 అంకణాలు ఇంటి స్థలం ఇవ్వడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. జర్నలిస్టులకు 18 అంకణాలు స్థలం ఇవ్వాలని క్యాబినెట్ తీర్మానం చేయడానికి నెల్లూరు నగరం ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎంపీలు ఆదాల ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లాలోని వైసీపీ ఎమ్మెల్యేలు కృషి చేశారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మేకపాటిని కలిసిన తహాశీల్దారు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఆత్మకూరు నియోజక వర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని ఏఎస్ పేట మండల నూతన తహాశీల్దారు హనోక్ బాబు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మేకపాటికి తాసిల్దార్ వివరించారు.

రెడ్ క్రాస్ కు ఎమ్మెల్యే సహకారం ఎనలేనిది

విశాలాంధ్ర - కావలి : రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎనలేని సహకారం అందించారని రెడ్ క్రాస్ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం కావలి రెడ్‌క్రాస్ బాధ్యులు డాకారపు రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరి ఒడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని అయన నివాసంలో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో కంపోనెంట్ బ్లాక్ నందు ఆధునిక యంత్ర పరికరాలు సమకూర్చడంలోనూ, డిజిటలైజ్ చేయడంలోనూ తమకు సహాయ, సలహాలు అందజేశారని అన్నారు. త్వరలో తలస్సిమియా కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ మార్కెట్ చైర్మన్ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరామిరెడ్డి, సాయికుమార్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పాలస్తీనపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ

ఇన్సాఫ్ కొవ్వొత్తులతో నిరసన

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : పాలస్తీనపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ఆజాద్ సెంటర్లో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ సిపిఐనగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్‌లు మాట్లాడుతూ జర్మనీలో హిట్లర్ యూదులను లక్షల మందిని చంపేశాడు కొంతమందిని వదిలేసి హిట్లర్ ఏమన్నాడు అంటే వీళ్ళు ఎంత దుర్మార్గులు ప్రపంచానికి తెలియాలని వీళ్ళని ప్రాణ బిక్ష పెడుతున్నానని చెప్పడం జరిగింది ఆ సమయంలో యూదులు అనేక దేశాలు ఆశ్రయం కోసం వెళితే పాలస్తీనా యూదులకు ఆశ్రయం కల్పిస్తే పాలస్తీనా పై తరచు యుద్ధం చేస్తూ వాళ్ల భూములు లాక్కొని ఇల్లు ధ్వంసం చేస్తున్నారు పసి పిల్లలను మహిళలను వృద్ధులను కిరాతకంగా చంపుతున్నారు గడిచిన ఒక్క నెలలో 8,000మంది పాలస్తీన్లను అతి కిరాతకంగా చంపేశారు. ఇంత కిరాతకులైనా ఇజ్రాయిల్లను వాళ్ళు తయారు చేసే ప్రోడక్టను ప్రపంచ దేశాలు మన భారతదేశ ప్రజలు అందరూ బైకాట్ చేయాలని ఇజ్రాయిల్ పాలస్తీనా పై చేస్తున్న మారణకాండ వ్యతిరేకిస్తూ ప్రజలు నిరసనలు రూపంలో తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ అహ్మద్, గోపాల్,అబీద్,షాకీర్,యూసుఫ్, గయాజ్,మున్వర్, షాకీర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

బోగోలు మండలంలోని రైతులకు వ్యవసాయ శిక్షణ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలుమండలం బోగోలుబిట్ 1,3 నాగులవరం, కోవూరుపల్లి సచివాలయాలపరిధిలోని రైతులకు నెల్లూరు జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం అధికారులు లక్ష్మీమాధవి, చక్రవర్తి, గీతాకుమారి మధురిమ తదితరులు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వర్షాలు ఆలస్యంగా కురిసే అవకాశం ఉన్నందున వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు ఆయా ప్రాంతాలకు అనువైన వేరుశనగ, పత్తి పెసర, మినుము, నువ్వులసాగుపై దృష్టిపెట్టాలన్నారు తొందరపడ రైతులు వరినారు పోయవద్దని బోరుబావులకిందవరి సాగుచేసేరైతులు వ్యవసాయ యాజమాన్య పద్ధతులను అవలంబిస్తూ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. పై కార్యక్రమంలో బోగోలు వ్యవసాయ అధికారులు సచివాలయ వ్యవసాయ సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF XIV ASST CITYCIVIL COURT AT CHENNAI
I.A.No. 02 of 2022
In
IA NO. 01 of 2021
IN
O.S No: 7306 OF 2012
South Andhra Luthern Church,A Society registered under the -Societi es Registration Act representedBy its Secretary, Mr.Dasari JohnSundaram.
..Petitioner/Petitioner/plaintiff
-Vs-
Mr. Yagani Adam Moses (Deceased),S/o. Jesudoss, and Ors
.........Respondent/Respondents/Defendants
To,
Mr.Parri Subaramaiaha, No.26-3-1909, Chan dramouli Nagar 9th street, Veda yepallem, SPSR Nellore District, A.P
..................4thRespondent/4thRespondent/4th Defendant
Please take notice that the above Application came up for hearing on20.10.2023 and the Hon'ble Court hasordered Paper Publication for the 4theRespondent. Please note that the nexthearing date is on 24.11.2023. Please bepresent either in person or through yourcounsel on the next hearing date failingwhich the matter will be decided in your absence. Dated at Chennai this the day of 04th November, 2023
S.RAJMAKESH(Counsel forPetitioner/Petitioner/Plaintiff)

IN THE COURT OF XIV ASST CITYCIVIL COURT AT CHENNAI
I.A.No. 03 of 2022
In
IA NO. 01 of 2021
IN
O.S No: 7306 OF 2012
South Andhra Luthern Church,A Society registered under the -Societi es Registration Act representedBy its Secretary, Mr.Dasari JohnSundaram.
..Petitioner/Petitioner/plaintiff
-Vs-
Mr. Yagani Adam Moses (Deceased),S/o. Jesudoss, and Ors
.........Respondent/Respondents/Defendants
To,
Mr.Parri Subaramaiaha, No.26-3-1909, Chandramouli Nagar 9th street, Veda yepallem, SPSR Nellore District, A.P
.... 4thRespondent/4thRespondent/4th Defendant
Please take notice that the above Application came up for hearing on20.10.2023 and the Hon'ble Court hasordered Paper Publication for the 4theRespondent. Please note that the nexthearing date is on 24.11.2023. Please bepresent either in person or through yourcounsel on the next hearing date failingwhich the matter will be decided in your absence. Dated at Chennai this the day of 04th November, 2023
S.RAJMAKESH(Counsel forPetitioner/Petitioner/Plaintiff)

IN THE COURT OF XIV ASST CITYCIVIL COURT AT CHENNAI
I.A.No. 04 of 2022
In
IA NO. 01 of 2021
IN
O.S No: 7306 OF 2012
South Andhra Luthern Church,A Society registered under the -Societi es Registration Act representedBy its Secretary, Mr.Dasari JohnSundaram
...Petitioner/Petitioner/plaintiff
-Vs-
Mr. Yagani Adam Moses (Deceased),S/o. Jesudoss, and Ors
.........Respondent/Respondents/Defendants
To,
Mr.Parri Subaramaiaha, No.26-3-1909, Chan dramouli Nagar 9th street, Veda yepallem, SPSR Nellore District, A.P
...........4thRespondent/4thRespondent/4th Defendant
Please take notice that the above Application came up for hearing on20.10.2023 and the Hon'ble Court hasordered Paper Publication for the 4theRespondent. Please note that the nexthearing date is on 24.11.2023. Please bepresent either in person or through yourcounsel on the next hearing date failingwhich the matter will be decided in your absence. Dated at Chennai this the day of 04th November, 2023
S.RAJMAKESH(Counsel forPetitioner/Petitioner/Plaintiff)

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పాఠశాల స్థాయి విద్యార్థుల ప్రతిభను తెలుసుకుని, దేశ వ్యాప్తంగా మెరుగైన ప్రమాణాలను రూపొందించేందుకు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పరీక్షలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం పరిశీలించారు. స్థానిక మూలాపేటలోని ,వేద సంస్కృత పాఠశాల, ఈఎస్ఆర్ఎమ్ పాఠశాలలు కేంద్రాలుగా 3, 6, 9 తరగతుల విద్యార్థులకు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వేపరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ పరీక్షల ఫలితాలను కొలమానంగా తీసుకుని విద్యావిధానంలోమెరుగైనసంస్కరణలు చేపడతారని తెలియజేసారు. అనంతరం స్థానిక వాకర్స్ రోడ్డు సమీపంలో డ్రైను కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలను కమిషనర్ పరిశీలించారు. డ్రైను కాలువల నిర్మాణాన్ని ప్రారంభించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతి కోసం మళ్లీ జగనే రావాలి



విశాలాంధ్ర-మనుబోలు : బీసీల రిజర్వేషన్లను పెత్తందారులకు తాకట్టు పెట్టింది చంద్రబాబుదైతే, బీసీలకు అధిక ప్రాధాన్యనిచ్చి, అధికారంలో భాగస్వాములను చేసిన ఘనత సీఎం జగనన్నది సర్వేపల్లి నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధనన్న దిఅని మనుబోలు మండల బీసీ నాయకుడు గుంజి రమేష్ అన్నారు. వెనుకబడిన కులాలకు చెందిన ఐదుగురిని ఉప ముఖ్యమంత్రులుగా చేసి సమాజానికి ఆదర్శంగా, ఆ కులాల వారికి నిజమైన గౌరవం ఇచ్చారని కొనియాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో బీసీలంతా కలిసి కాకాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని బీసీల సాధికార కోసం జగనన్నని మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

మినుము పంటలను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు

విశాలాంధ్ర-పలేటీవారిపాలెం: మండలంలోని అంకభూపాలపురం గ్రామంలో సాగులో ఉన్న మినుము పంటను మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ రైతులతో కలిసి మినుము పంటను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న వర్షా భావ ప్రభావం వలన గత నెల రోజులు క్రితం సాగులో ఉన్న మినుము పంట వారం రోజుల్లో వర్షం కురవకపోతే మినుము పంట నష్టం వాటిల్లుతుందన్నారు. రైతు భరోసా కేంద్రం నందు పంపిణీ కొరకు నువ్వులు, జొన్నలు మరియు ఉలవలు విత్తనాల కొరకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యానవన సహాయకులు నాగరాజు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

మినుము పంటలపై పొటాషియం నైట్రేట్‌ను పిచికారీ చేయాలి :ఏవో

విశాలాంధ్ర-వరికుంటపాడు: దక్కనూరు గ్రామంలో సాగు చేయుచున్న మినుము పంటను శుక్రవారం నాడు మండల వ్యవసాయ అధికారి వి రవికుమార్ పరిశీలించారు. వర్షాభావ సమయంలో నీటి ఎద్దడిని ఎదుర్కొనుచున్న పంటలపై పొటాషియం నైట్రేట్ (13-0-45 మల్టీ-కె) లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున ఎకరానికి రెండు కేజీలను నీటితో స్ప్రే చేసుకున్నట్లయితే పంట వడలి పోకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. వరికుంటపాడు, విరువూరు రైతు భరోసా కేంద్రాలలో శనగ విత్తనాల రిజిస్ట్రేషన్ ముగిసినది అని మరియు రైతుల జాబితాను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించడం అయినదని తెలిపారు. ఈనెల ఏడో తారీఖున రైతు భరోసా రెండవ ఇన్స్టాల్మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయబోతుంది అని ఇందులో భాగంగా మన మండలంలో 6565 మంది రైతులకు 1.32 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరుగుతుంది అని మరియు ఆయా గ్రామ రైతుల వివరాలను సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ కోసం ప్రదర్శిస్తున్నారు.

పోలీస్ వెల్ఫేర్‌డే నిర్వహించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రధమ కర్తవ్యంగా భావించి "పోలీస్ వెల్ఫేర్ డే" జిల్లా ఎస్పీ డా.కె. తిరుమలేశ్వర రెడ్డి నిర్వహించారు. విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బంది సంక్షేమానికి నిత్యం కృషిచేస్తామన్నారు. వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన సమస్యల అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీస్వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయంలో అర్జీలను స్వయంగా స్వీకరించి, సమగ్రంగా విని, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని ఎస్పీ భరోసా కల్పించారు. డిజర్షన్ నుండి విధులకు తీసుకోవడం, ప్రమోషన్, బదిలీలు, సర్వీసు సంబంధిత సమస్యలు, గ్రేడ్ ఇంక్రిమెంట్, డిప్యుటేషన్, భద్రత, హౌసింగ్ లోను సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు సంబంధిత అర్జీలు స్వీకరించారు.

డైలీ కార్మికుల 4 నెలల జీతం బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - కావలి : మున్సిపాలిటీలో డైలీ పారిశుద్ధ్య కార్మికులుగా పనులు చేస్తున్న వారికి పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ మేనేజర్ షేక్ సికిందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ డైలీ కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడం చాలా అన్యాయమని వీరందరూ నిరుపేదలన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు మున్సిపల్ అధికారులు ప్రతినెల జీతాలు ఇవ్వకుండా ఇలా ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పనులు చేయించుకుంటూ ప్రతినెల జీతాలు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేయడం చాలా దుర్మార్గమైన విషయమని, అప్పులు తెచ్చుకొని కుటుంబాలు పోషించుకుంటున్నారని, తెచ్చిన అప్పులు తీర్చలేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు అధికారులు పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కార్మికులకు ఇవ్వవలసిన నాలుగు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలా లేని పక్షంలో మున్సిపల్ కార్యలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి వై కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు పి పెంచల నరసింహ, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు తురక సీనయ్య, బిడదల మహేష్, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ జక్కా వెంకయ్య 93వ జయంతి

విశాలాంధ్ర - కావలి : కామ్రేడ్ జక్కా వెంకయ్య 93వ జయంతి వేడుకలను స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కార్మికులు గంగపట్ల వెంకటేశ్వర్లు, గంగపట్ల చిన్నమ్మ, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మార్క్సిస్టు పార్టీ పోరాటాలలో జక్కా వెంకన్న వేగుచుక్కని, భూస్వామ్య రాజకీయాలు, పెత్తందారులు రాజ్యం ఏలుతున్న రోజులలో పేద ప్రజలకు అండగా నేనున్నానంటూ ముందుకు వచ్చి నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. అల్లూరు శాసనసభ్యులుగా రెండుసార్లు గెలిపొంది జిల్లా ప్రజానీకానికి ఎంతో సేవ చేశారన్నారు. అంతే కాకుండా సీపీఎం పార్టీలోఎన్నో బాధ్యతలను నిర్వహిస్తూ భూ పోరాటాలతో పాటు ప్రజా సమస్యలు, రైతు సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేశారని, రైతులకు సాగునీరు, గిట్టుబాటు ధరల కొరకు, పేదలకు భూములు పంచడంతోపాటు ఇండ్ల స్థలాలను పంచిన మహా నాయకుడు అన్నారు. ఆయన లేని లోటు తీరనిదని, వెంకన్న ఆశయాలు కార్యకర్తలు పునికి పుచ్చుకొని ముందుకు తీసుకుని వెళ్తామని, ఆయనపోరు బాటలోనే కార్యకర్తలు పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ వెంకయ్య, సిఐటియు నాయకులు వై కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు పి పెంచల నరసింహ, కే ప్రభాకర్, ప్రవీణ్, సిఐటియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు ప్రత్యేక ప్రచార దినాలలను సద్వినియోగం చేసుకోండి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఈనెల 4,5 వ తేదీల్లో నిర్వహించే ఓటరు ప్రత్యేక ప్రచార దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్క ఓటరూ జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహనా ర్యాలీని స్థానిక వి.ఆర్.కళాశాల మైదానం నుంచి కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. ఎన్నికల విభాగం బి.ఎల్.ఓ లు, అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ప్లకార్డులు, కరపత్రాలు, 40 వాహనాలతో ప్రచారాన్ని నిర్వహిస్తూ నగర నియోజకవర్గ పరిధిలోని గాంధీ బొమ్మ, నర్తకి కూడలి, బోసు బొమ్మ, నాలుగు కాళ్ల మండపం, గుప్తా పార్క్, పుట్టా ఎస్టేట్, ఇరుగాళమ్మ దేవాలయం కూడలి, అలంకార్ సెంటర్, సి.ఏ.ఎమ్ స్కూల్, వి.ఆర్.సి, ముత్తుకూరు గేట్ కూడలి, ఆత్మకూరు బస్టాండ్, మైపాడు గేట్, మైపాడు కూడలి, నవాబ్ పేట మెయిన్ రోడ్, స్టోన్ హౌస్ పేట మీదుగా ప్రచార ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు ప్రత్యేక ప్రచార దినములలో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, జాబితాలో ఓట్లను సరిచూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫారం 6,7,8 దరఖాస్తులను అందజేయాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఓటరు జాబితాలో సవరణలు, మార్పు చేర్పులకోసం ఏర్పాటు చేసిన ప్రచార దినములను అర్హులైన ఓటర్లు వినియోగించుకుని పరిపూర్ణమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఏ.ఈ.ఆర్.ఓ లు, సూపర్ వైజర్లు, బి.ఎల్.ఓ లు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బోగస్ ఓట్లను తొలగించండి

జాయింట్ కలెక్టర్ కు ఉచ్చి విజ్ఞప్తి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఓటర్ల జాబితాలు నవీనీకరణ,డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలపైరాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్‌తో జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్‌లు పాల్గొని చర్చించారు. నగరంలో ఫేక్ ఓట్లు తొలగించని విషయాన్ని ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ జాయింట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశంపార్టీ బిఎల్ఏలు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలు వెరిఫై చేసి చనిపోయిన వారి ఓట్లను, ఫేక్ ఓట్లను,చాలా సంవత్సరాల నాడు ఆ ప్రాంతం వదలి వెళ్లిన వారి ఓట్లను గుర్తించి సంబంధిత బిఎల్ఓలకు దరఖాస్తు చేయడం జరిగింది. డ్రాఫ్ట్ రోల్ విడుదల చేసిన తరువాత పైన ఇచ్చిన అర్జీలకు సంబంధించి కేవలం చనిపోయిన వారి ఓట్లు మాత్రమే తొలగించారని, ఫేక్ ఓట్లను, ఇళ్ళు ఖాళీ చేసివెళ్లిపోయిన వారి ఓట్లనుఒక్కటి కూడా తొలగించలేదని, అధికార పార్టీ నేతల ఒత్తిడితో వాటిని బిఎల్ఓలు తొలగించలేదని జెసి దృష్టికి తెచ్చారు. మేము ఇచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి వాటిని జాబితా నుంచి తొలగించండి, లేదా సదరు బిఎల్ఓకు వారి అడ్రస్ తెలిసి ఉండి వారు నగరంలోని 28 డివిజన్ల పరిధిలో కాపురం ఉంటే ఆ వివరాలుమాబిఎల్ఏలకుసమాచారం ఇచ్చేవిధంగాబిఎల్ఓలనుఆదేశించండిఅనిజాయింట్ కలెక్టర్ని కోరడం జరిగింది.నగర పరిధిలో లేకుండా జాబితాలలోఉన్న ఫేక్ ఓట్లను నిష్పక్షపాతంగా తొలగించమని భువనేశ్వర ప్రసాద్ కోరారు.దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందించి జిల్లా వ్యాప్తంగా అందరూ ఈఆర్ ఓ లకు అదేశించి ఫేక్ఓట్లులేకుండాచేస్తామనిహామీ ఇచ్చారు.నగర పరిధిలో జనాభాకుతగ్గ సంఖ్యలో ఓటర్లు లేరనిఓటర్ల సంఖ్య పెంచే ప్రక్రియలో దొంగ ఓట్లకు అవకాశం లేకుండాబి ఎల్ఓ కు వచ్చిన ప్రతి కొత్త ఓటు అర్జీ కాపీని బిఎల్ఏలకు ఇచ్చి పారదర్శకంగా చేయమని ఉచ్చి కోరారు. ఓటర్ల సంఖ్య తగ్గడానికి కారణం నగరానికి అనేక కారణాలతో చుట్టుపక్కల నియోజకవర్గాల నుంచి వచ్చి కాపురం వుంటూ వారి ఓట్లను వారినేటివ్ గ్రామలలోనే ఉంచుకొని నగరంలో ఓటర్లుగా నమోదు కావడానికి ఆసక్తి చూపడం లేదు. ఈ విధంగా నగరంలో రెండు లక్షలకు పైగా జనాభా ఉన్నారని,అందువల్ల జనాభాకుతగ్గ నిష్పత్తిలో ఓటర్లు లేరనిఉచ్చివివరించారు. ఈ సమావేశంలో లవన్న, ఆషార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

టిడిపి బీసీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి: నెట్ క్యాప్ చైర్మన్

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండల బిసి టిడిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని నెట్ కేఫ్ చైర్మన్ దాసరి భాస్కర్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మనుబోలు స్థానిక సచివాలయం 2 సమీపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మనుబోలు మండల టిడిపి నాయకులు వైసిపి ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని విమర్శించడం జరిగిందని, ఎక్కడో కొల్లు రవీంద్ర గురించి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. మనుబోలు మండల వ్యాప్తంగా తాను నెట్ క్యాప్ చైర్మన్గా, ఏఎంసి వైస్ చైర్మన్ గా అధికార ప్రతినిధిగా ,బిసి నాయకులు వైసిపి లో వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. అంతే కాకుండా ఆర్ కృష్ణయ్య ,బీద మస్తాన్ రావు లను రాజ్యసభకు పంపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. తన ఆరోగ్యం బాగాలేదని బెయిల్ మీద చంద్రబాబు జైలు నుండి బయటకు వస్తే టిడిపి నాయకులు సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదం అన్నారు. బీసీలకు వైసిపి ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని విజ్ఞత లేకుండా మాట్లాడుతున్న మండల టిడిపి బీసీ నాయకులు ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో బీసీ బడుగు బలహీన మైనార్టీ వర్గాలు 17 మంది ని అవకాశం కల్పించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని అన్నారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాలు బీసీలకు జగన్ మోహన్ రెడ్డి కల్పించారని తెలిపారు. అనంతరం ఎఎంసి వైస్ చైర్మన్ చందలూరు శ్రీనివాసులు ,అధికార ప్రతినిధి మహేంద్ర వర్మ, బిసి వర్గాలకు న్యాయం జరిగేది ఒక్క వైసీపీ ప్రభుత్వంలోనేనని ఆ విషయాన్ని టిడిపి మండల నాయకులు గుర్తుచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుడుముల వెంకట రమణయ్య ,గుంజి రమేష్, నవకోటి ,కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇస్తామనడం దళితులకు ద్రోహం చేయడమే

- దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి

విశాలాంధ్ర - కావలి : ఈనెల 2వ తేది తుమ్మలపల్లి కళాక్షేత్రం విజయవాడలో జరిగిన బుడగ జంగాల సభలో సజ్జల రామకృష్ణారెడ్డి బుడగజంగాలను ఎస్సీలలో చేర్చి అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపించి ఉన్నామని, త్వరలో మీకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇప్పిస్తానని, అలాగే శంభిన కాపులకు కూడా ఎస్సీ సర్టిఫికెట్లు ఇప్పించామని చెప్పడం దారుణమైన విషయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ విలేఖరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ దళిత కులాల్లో ఇతర కులాలను చేర్చి ఎస్సీ రిజర్వేషన్ ను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. బోయలను ఎస్టీలలో చేర్చి అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతి పంపినామని, 15 రోజుల్లో అందరికీ తాత్కాలిక ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ సర్టిఫికెట్లు ఇప్పిస్తామని చెప్పడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డి అదే సభలో ఎస్సీలు మాకు వ్యతిరేకంగా ఉన్నారు కాబట్టి, మీరు ఇతర కులాల వారు భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పడం అప్రజాస్వామికం అన్నారు. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లలో దొంగ సర్టిఫికేట్ల బెడద ఉన్నదని, రైల్వే ఉద్యోగుల్లో 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తుల్లో 35 శాంత దొంగ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు చేస్తూ అసల్కైన దళిత, గిరిజనులకు రిజర్వేషన్లు చెందుకుండా చేస్తున్నారని తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డి స్టేట్మెంటు తీసుకుని తహసిల్దార్ కార్యాలయలాల్లో సర్టిఫికేట్లు తీసుకుని ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. ఒకసారి ఉద్యోగం పొందిన తరువాత ఎట్టి పరిస్థితుల్లో తీసి వేయకూడదని సుప్రీంకోర్టు ఆర్డర్‌ను అడ్డం పెట్టుకుని ఎస్సీ, ఎస్టీలకు సంబందించిన ఉద్యోగాలను వారు పొందుతున్నారన్నారు. అసల్కైన దళిత గిరిజనులు ఉపాధి పనులు, కూలి పనులు చేసుకుని ఆర్థికంగా చితికిపోయి ఉపాధిలేక కునారిల్లుతుంటే జగనన్న లేనిపోని కొత్త కొత్త కులాలను తీసుకుని వచ్చి ఎస్సీలో చేర్చి కూలి పనులు చేసుకుంటూ చదువుకుని కూడా ప్రయోజనం లేకుండా పోతుందని వాపోయారు. ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగస్థుల బిడ్డలు మాత్రమే అన్ని సౌకర్యాలు పొందుతుండం వల్ల కింది దళితుల గురించి పట్టించుకోవడం లేదని, ఏ కులాన్ని చేర్చినా దళితులు ఉద్యమించక తప్పదని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, ముక్కుమోహన్‌రావు, నారుబోయిన ఆనందరావు పాల్గొన్నారు.

బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పట్టణంలోని 17వ వార్డు నారాయణ స్కూల్, రాయి వారి అరుగు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, పార్టీ నాయకులు పార్టీ మినీ మేనిఫెస్టోలోని తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాతలకు ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి, ఇంటింటికి సురక్షిత నీటి సరఫరా అంశాలను స్థానికులకు వివరించిన నాగేశ్వరరావు పేదల కోసం అప్పట్లో చంద్రబాబు నాయుడు కందుకూరు పట్టణంలో 1400 మందికి జిప్లస్ త్రీ ఇల్లు నిర్మిస్తే నాలుగున్నర సంవత్సరాలుగా లబ్ధిదారులకు ఇవ్వకుండా పక్కన పెట్టారని నాగేశ్వరరావు విమర్శించారు. చంద్రబాబు కి, తెలుగుదేశం పార్టీకి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతోనే నాలుగేళ్ల పాటు వాటి గురించి పట్టించుకోలేదన్నారు. తెలుగుదేశం హయాంలో కట్టిన ఇళ్లకు రంగులు వేసుకుని ఇప్పుడు ప్రారంభోత్సవాలు చేయడం చూస్తుంటే వాళ్లకి పబ్లిసిటీ పిచ్చి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని అన్నారు. గత ప్రభుత్వంలో లాగా అందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరిన నాగేశ్వరరావు వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సమస్యలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని, అభివృద్ధిని పక్కన పెట్టి దోచుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రాధాన్యత ఇస్తున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు దివి శ్రీనివాసులు, నాయకులు ముట్టే రామారావు, రావి వెంకటేశ్వర్లు, అత్తంటి మాధవ, అత్తంటి మాల్యాద్రి, దివి వెంకటేశ్వర్లు, నల్లూరి సింగయ్య, అమర రామలింగయ్య, జంపాల శ్రీకాంత్, కాకుమాని శ్రీనివాసులు, కాకుమాని ఆంజనేయులు, బెల్లం వెంకటేశ్వర్లు, తొట్టెంపూడి వెంకటేశ్వర్లు, మణిశంకర్, మలినేని శీను, రావి జాలయ్య, ఉన్నం కృష్ణమోహన్, గంటా శ్రీకాంత్, చిడిపోతు కోటేశ్వరరావు, చేకూరి వెంకటేశ్వర్లు, బత్తిన వంశీ, ఆముదాలపల్లి శ్రీనివాసులు, చేకూరి వీరాస్వామి, పిడికిటి రఘు, కాకుమాని మాల్యాద్రి, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ మున్నా, చుండూరు శ్రీనివాసులు, పులి నాగరాజు, నగర జయకృష్ణ, సయ్యద్ జియావుద్దీన్, షేక్ ఫాజిల్ ముప్పవరపు వేణు, మచ్చా మనోహర్, షేక్ కరిముల్లా, గుమ్మా శివ, తొట్టెంపూడి అశ్విని సుధారాణి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరపురం జనసేన కస్టర్ ఇన్చార్జిగా ఆలియా

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : స్థానిక 53, 54 డివిజన్ల వెంకటేశ్వంపురం కస్టర్ ఇంచార్జిగా షేక్. ఆలియాను నియమించినట్లు, జనసేన నగర అధ్యక్షులు సుజయ్ బాబు తెలిపారు. నియామక పత్రాన్ని ఆమెకు శుక్రవారం అందజేశారు.

పోర్టు మేస్త్రీలకు అండగా ఉంటుంది

విశాలాంధ్ర- ముత్తుకూరు: అదానీ కృష్ణపట్నం పోర్టు కూలీలను కోర్టుకు తీసుకుని వచ్చి పోర్టును శుభ్రంగా ఉంచుతున్న మేస్త్రీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హెచ్ఆర్ హెడ్ గంట వేణుగోపాల్ తెలిపారు. ఇటీవల కాలంలో వేణుగోపాల్‌కు అనారోగ్యం సంభవించడంతో ఆయన హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారు. దీంతో మేస్త్రీలు అందరూ ఆయన త్వరగా కోలుకోవాలని కృష్ణపట్నం వేణుగోపాల స్వామికి మొక్కుకున్నారు. దీంతో శుక్రవారం శ్రీ సత్యభామ సమేత రుక్మిణీ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తనకు అనారోగ్యం సంభవించినప్పుడు తనను పరామర్శించేందుకు అనేకమంది హాస్పిటల్‌కు రావాలని చెప్పడంతో అక్కడ ఇబ్బందిగా ఉంటుందన్న ఉద్దేశంతో తన వద్దకు ఎవరు రావద్దని చెప్పడంతో మేస్త్రీలు ఇతరులు అక్కడికి రాలేకపోయారు అన్నారు. కృష్ణపట్నం పోర్టులో సుమారు 1000 మంది పోర్టును శుభ్రపరిచేందుకు ఉన్నారని వారిని కోర్టుకు తీసుకువచ్చి తీసుకుని వెళ్లే మేస్త్రీలు కూడా ఉన్నారు. మేస్త్రీలు నాపై ప్రేమతో ఇలాంటి దైవ కార్యక్రమాన్ని చేపట్టడం తనకు ఎంతో సంతోషదాయకంగా ఉందని ఆయన తెలిపారు. అలాగే ఒకరి పట్ల ఒకరు భక్తిశ్రద్ధలతో, ప్రేమాను రాగాలతో ఉండాలని ఆయన కోరారు. అనంతరం మాజీ సర్పంచ్ మొలకమ్మ మాట్లాడుతూ కోర్టు పరిసర ప్రాంతాల గ్రామాలలో అభివృద్ధి చెందించడంలో వేణుగోపాల్ ఎంతో సహకరించారని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు ప్రతినిధులు గణేష్ శర్మ,, శివ, భాను ప్రకాష్, శివకుమార్ , మేస్త్రీలు.తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటి-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పంచాయతీ లోని 71 బూత్ నందు బాబు షూరిటి-భవిష్య త్ గ్యారంటీ కార్యాక్రమ తెలుగు దేశం పార్టీ,మాజీ ఎంఎల్ఏ, వేం కటగిరి నియేజక వర్గ ఇంఛార్జీ కురు గొండ్లరామకృష్ణ అదేశా లతో,రాపూరు మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర రెడ్డి క్లస్టర్ 3 ఇంచార్జ్ కొండ్లపూడి రా ఘవరెడ్డి సూచనల మేరకు, రాపూరు పట్టణ అధ్యక్షులుఏదోటి కోటేశ్వరరావు మరియుతెలుగు మహిళా మండల అధ్యక్షరాలు చిల్లవూరి రమణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం రాపూరు పంచా యతీ, 71 బూ త్ నందు,బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి మరియు క్లస్టర్ 3 కోర్డి నేటర్, వల్లపల్లి బాబు,పట్టణ తెలుగు దేశం ఉపాద్యాక్షులు డాక్టర్ వేణుగోపాల్, పాపయ్య, బాలయ్య , మహేష్ గారు, రాజశేఖర్, గోపి, కోశోర్, బాబు నాయుడు, మానూరు కోటీశ్వర రావు, సుబ్రహ్మణ్యం,తెలుగు దేశం కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనడం జరిగింది.

బంకులో పెట్రోల్ నిండుకుంది

విశాలాంధ్ర - మనుబోలు : స్థానిక బైపాస్ రోడ్‌లోని హెచ్‌పి పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ నిండుకుంది. ఫలితంగా గత ఐదు రోజులుగా పెట్రోల్ కోసం స్థానికులు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు. ఈ బంకులో పెట్రోల్ ఉందని ఇక్కడకు వెళ్లిన వాహనదారులకు పెట్రోల్ లేదనే సమాధానం సిబ్బంది చెప్పడం పెద్ద ఇబ్బందిగా మారింది. ఇక్కడ పెట్రోల్ బంకు ఏర్పాటు చేసి సుమారు మూడు సంవత్సరాలుకావస్తోంది. బంకులో పెట్రోల్ స్టాక్ పెట్టుకోవడంలోతరచు డీలర్ విఫలం అయ్యాడని విమర్శలు ఉన్నాయి. పెట్రోల్ కంపెనీ లావాదేవీలో తేడా వచ్చినందున పెట్రోల్ డీజిల్ సరఫరా నిలిపేసినట్లు సమాచారం. ఫలితంగా ఐదు రోజుల నుండి బొంకుకు వెళ్లిన వాహనదారులకు పెట్రోల్. డీజిల్ లేదనే సమాధానం సిబ్బంది చెబుతున్నారు. ఇక్కడ బంకు ఉందని. పెట్రోల్ డీజిల్ ఉంటుందని నమ్మి వచ్చిన వాహనదారులకు స్టాక్ లేక పలు వాహనదారులు ఇబ్బందులు పడుతు న్నారు. అనేకమంది కాగితాలపూరు రోడ్డుకు డీజిల్ పెట్రోల్ కొరకు వెళ్లుతు అష్ట కష్టాలు పడుతున్నారు. స్టాక్ తెప్పించకుండా డీలర్ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం విమర్శలకు దారి తీస్తోంది. తొందరగా డీజిల్ పెట్రోల్ స్టాక్ నింపి తమ కష్టాల పడకుండా చూడాలని వాహనదారులు డీలరుకు మొరపెట్టుకుంటున్నారు.

ఆదరణ కేంద్రంలో జొన్నలగంట బాల మస్తానయ్య వర్ధంతి

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణకేంద్రంలో బోగోలుకు చెందిన జొన్నలగడ్డ బాల మస్తానయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మండల తెలుగుదేశంపార్టీ కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ బాల మస్తానయ్య పార్టీకి చేసిన సేవలు మరవలేనివని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పార్టీ తరపున కోరుకుంటున్నామన్నారు. బాల మస్తానయ్య సతీమణి జయమ్మ ఆదరణ కేంద్రం వంటగది నిర్మాణానికి 20వేల రూపాయలను ఆదరణకేంద్రం నిర్వహకులు సింహాద్రిరావుకి అందజేశారు . అనాథలకు భోజనం, పండ్లు,స్వీట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్కాకుల మాధవరావు, నేతి వెంకట పిచ్చయ్య, మస్తానయ్య కుటుంబ సభ్యులు మౌణి, మాధవి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

చిన్నారిని ఆశీర్వదించిన జనసేన, కేఎస్ఎస్



విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 3వ వార్డు వైసీపీ ఇంచార్జి మండలి కృష్ణారావు మనవరాలిని జనసేన పార్టీ నాయకులు, కెఎస్ఎస్ (కాపు సంక్షేమ సేన) సభ్యులు ఆశీర్వదించారు. శుక్రవారం స్థానిక మన్నెం గోపాలకృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన భారసాల కార్యక్రమంలో చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, కావలి నియోజకవర్గ కెఎస్ఎస్ అధ్యక్షులు సాదు శ్రీధర్, కెఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి పాలడుగు వెంకటేశ్వరరావు, కావలి కెఎస్ఎస్ ఉపాధ్యక్షులు పసుపులేటి బాబురావు, ఇండ్ల వెంకటేశ్వర్లు, కావలి జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ కార్యదర్శి రామిశెట్టి కిషోర్, తోట శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో సవరణలు త్వరగా పూర్తి చేయండి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: పరిపూర్ణమైన ఓటరు జాబితా రూపొందించడంలో భాగంగా అందుకున్న ఫారం 7 ల ద్వారా సవరించాల్సిన మార్పు చేర్పులను పెండింగు లేకుండా పూర్తి చేయాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఎన్నికల విభాగం సిబ్బందిని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పురోగతిపై సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫారం 7 ద్వారా 500, ఫారం 8 ద్వారా 1300 సవరణలు ఇంకా పెండింగులో ఉన్నాయని ఎన్నికల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా నగర పాలక సంస్థ పరిధిలోని ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని క్రమశిక్షణగా పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఈఆర్ఓలు, సూపర్ వైజర్లు, బిఎల్ఓలు, నగర పాలక సంస్థ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.